www.ninadam.co.in
నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం 25-4- 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

# ఓటుతోనే కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

## మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

మాచారెడ్డి: వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని మోసగించిన కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ జహీరాబాద్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్‌తో కలిసి కామారెడ్డి జిల్లా మాచారెడ్డి, కామారెడ్డి మండలాల్లో పోచారం బుధవారం రోడ్ షో నిర్వహించి మాట్లాడారు. పంద్రాగస్టులోపు రుణమాఫీ చేస్తామంటున్న సీఎం.. ఇప్పటికీ రైతుబంధు పూర్తిగా ఇవ్వలేదని విమర్శించారు. ప్రజల బతుకులు మార్చే కేసీఆర్ నాయకత్వానికి మద్దతు తెలుపుతూ బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 'పాంచ్ న్యాయ్' పేరుతో ప్రజలకు పంగనామాలు పెట్టేందుకు యత్నిస్తున్నదని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పేర్కొన్నారు.

# ప్రమాణం చేద్దాం రా



- రేపు పదింటికి ఇద్దరం గన్‌పార్క్‌కు పోదాం
- అమరవీరుల స్తూపం సాక్షిగా ఒట్టేసుకుందాం
- ఆగస్టు 15లోగా హామీలు అమలు చెయ్యకుంటే
- ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తవా?
- అమలైతే నేను ఎమ్మెల్యే పదవి వదులుకుంటా
- తర్వాత వచ్చే ఉప ఎన్నికల్లోనూ పోటీ చెయ్యను
- సీఎం రేవంత్‌రెడ్డికి సూటిగా హరీశ్‌రావు సవాల్

**సంగారెడ్డి:** నీ సవాల్ నేను స్వీకరిస్తున్న.. రైతులకు రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు, 13హామీలను ఆగస్టు 15లోగా అమలు చెయ్యకుంటే సీఎం పదవికి రాజీనామా చేస్తవా? నువ్వు అమలు చేస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్త.. ఉప ఎన్నికల్లో కూడా పోటీ చెయ్య. డొంక తిరుగుడు వద్దు.. దమ్ముంటే శుక్రవారం ఉదయం 10గంటలకు గన్‌పార్కులో అమరుల స్తూపం కాడికి రా.. అమరవీరుల సాక్షిగా ఇద్దరం ప్రమాణం చేద్దాం' అని సీఎం రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సవాల్ విసిరారు. బుధవారం సంగారెడ్డి జిల్లాలో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ నామినేషన్ కార్యక్రమం, ఖమ్మంలో నిర్వహించిన పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న హరీశ్, ఆయాచోట్ల మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టు 15లోగా హామీలను అమలు చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని, ఐదేండ్లు ఎమ్మెల్యేగా ఉన్నదానికంటే కోట్ల మంది తెలంగాణ ప్రజలకు రుణమాఫీ, ఆరుగ్యారెంటీలు అందితే అదే తనకు సంతృప్తినిస్తుందన్నారు. తాను ఎప్పుడూ పదవుల కోసం పాకులాడలేదని, పదవుల త్యాగ తనకు కొత్తకాదని, గతంలో మంత్రి, రెండుసార్లు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానని చెప్పారు. పదవుల కంటే తెలంగాణ ప్రజల ప్రయోజనమే తనకు ముఖ్యమని స్పష్టంచేశారు. కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతున్నదనే ఆపదమొక్కులు

'ఆరు గ్యారెంటీలు, 13 హామీలు వంద రోజుల్లో అమలు చేయక కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోతున్నది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి తొండి రాజకీయాలు చేస్తున్నడు.. ఆపదమొక్కులు మొక్కుతున్నడు' ఎన్ని చేసినా ప్రజలు కాంగ్రెస్‌ను, రేవంత్‌రెడ్డిని నమ్మే పరిస్థితి లేదని హరీశ్ దుయ్యబట్టారు. హామీలు అమలు చెయ్యిమంటే బీఆర్ఎస్‌ను రద్దు చేస్తరా అని రేవంత్ సవాల్ చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని, ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. 'అధికారంలోకి వచ్చిన వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు, 13 హామీలు అమలు చేస్తం, హామీల అమలు బాధ్యత నాది అని సోనియాగాంధీ ప్రమాణం చేద్దాం రా స్వయంగా తెలంగాణ ప్రజలకు తన సంతకంతో లేఖ రాసింది.

ఆరు గ్యారెంటీలతోపాటు

ఏడో గ్యారెంటీగా కాంగ్రెస్ ముఖ్యమంత్రి రోజూ ప్రజలను కలుస్తరని సోనియా అన్నరు. వందరోజుల్లో హామీల అమలు అని అన్ని పత్రికల్లో ఫుల్ పేజీ యాడ్‌లు ఇచ్చారు. కాంగ్రెస్ పాలన వచ్చిన నాలుగు నెలలు కావస్తున్నా హామీల అమలు ఏమైంది? సోనియాగాంధీ రాసిన లేఖకు కూడా విలువలేదా?' అని హరీశ్ ప్రశ్నించారు. ఆరింటిలో ఐదు గ్యారెంటీలను ఇప్పటికే అమలు చేశామని రేవంత్‌రెడ్డి చెబుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పాలనలో ఉచిత బస్సు మినహా అంతా తుస్సేనని హరీశ్ ఎద్దేవా చేశారు.

### రహదారి నిర్మాణ సమస్యల పరిష్కానికి

# చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 నినాదం న్యూస్ :** నిమ్మగూడెం, ఆజంనగర్ నుండి ప్రేమనగర్ వరకు రహదారి నిర్మాణ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం భూపాలపల్లి మండల పరిధిలోని నిమ్మగూడెం, ఆజంనగర్ నుండి ప్రేమ్ నగర్ వరకు నిర్మించనున్న రహదారిని ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజంనగర్ నుండి ప్రేమ్ నగర్ వరకు రహదారి నిర్మాణానికి కావలసిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయుటకు వివరాలు అందజేయాలని తెలిపారు. దాదాపు 3.5 కిలోమీటర్లు వరకు రహదారికి ఇరువైపుల భూమి అవసరం ఉందని అన్నారు. రెండు వైపుల భూ సేకరణ చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. రహదారి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణకు అవసరమైన భూ ప్రతి పాదనలతో పాటు రైతుల వివరాలు అందచేయాలని తెలిపారు. ఆర్ అండ్ బి, రెవెన్యూ, కాంట్రాక్టర్ సంయుక్తంగా సర్వే నిర్వహించి నివేదికలు అంద చేయాలని ఆదేశించారు. ప్రజా అవసరాల దృష్ట్యా రహదారి నిర్మాణానికి అవసరమైన భూమికి ఆయా రైతులకు పరిహారం చెల్లించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రహదారి నిర్మాణంలో అవసరమైన చోట వంతెనలు నిర్మించాలని అన్నారు. మిరాజ్ పేట నుండి ప్రేమ్ నగర్ వరకు రహదారి నిర్మాణానికి హద్దులు నిర్ణయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### భూ భాకాసురులు

# కబ్జా దారుల అరెస్ట్

## 12మందిపై కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు, 4గురి రిమాండ్ జైలుకు తరలింపు



# ఎండ పేరు చెప్పి రైతులకు టోకరా



- ధాన్యం లారీలో బస్తాలు మాయం
- ప్రతి లారీకి 8 నుంచి 10 బస్తాలు కట్
- ట్రక్ షీట్‌లో తగ్గుతున్న బస్తాల లెక్కలు

**హైదరాబాద్:**ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్ల దోపిడీ పెచ్చుమీరిపో తున్నది. నిన్న మొన్నటివరకు 40 కిలోల వడ్ల బస్తాకు 41 కిలోల నుంచి 42 కిలోలు వరకు జోకారు. ఈ విషయంపై పత్రికల్లో కథనాలు రావడంతో దోపిడీ తీరు మారింది. మంచిర్యాల జిల్లాలో కొనుగోలు కేంద్రాల్లో ప్రస్తుతం బస్తాకు బస్తా వెయిట్ మాత్రమే వేస్తున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వెళ్లాక అక్కడ లారీ లోడ్‌కు 8 బస్తాల నుంచి 10 బస్తాలు అంటే 320 కిలోల నుంచి 400 కిలోల వరకు కటింగ్ పెడుతున్నారు. దీంతో కొనుగోలు కేంద్రంలో రైతులు వేసిన బస్తాలకు మిల్లులు ట్రక్ షీట్‌లో ఇచ్చే బస్తాలకు తేడా ఉంటుంది. ఉదాహరణకు కొనుగోలు కేంద్రంలో నలుగురు రైతులు 500 బస్తాలు విక్రయిస్తే, మిల్లులు ఇచ్చే ట్రక్ షీట్‌లో 492 బస్తాల నుంచి 490 బస్తాలు వస్తున్నాయి. అంటే ఒక్కొక్క రైతుకు సగటున రెండు నుంచి రెండున్నర బస్తాలు తక్కువ పడుతున్నాయి. ఇలా ప్రతి రైతుకు కొంత ధాన్యం కట్ చేయాల్సి వస్తున్నది.

# భూ భాకాసురులు కబ్జా దారుల అరెస్ట్

**కరీంనగర్, ఏప్రిల్ 24(నినాదం న్యూస్):** నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి వాటినే నిజమైనవిగా చూపించి ఇంటిస్థలాన్ని కాజేయడమే గాక విక్రయదారులను బెదిరింపులకు గురిచేసి డబ్బు దోపిడీకి పాల్పడినందుకు గాను 18 వ డివిజన్ కార్పొరేటర్ సుదగోని మాధవి తో పాటు అతని భర్త కృష్ణ గౌడ్ , కొత్త జైపాల్ రెడ్డి లతో పాటు మున్సిపల్ ఆర్ ఐ సీనియర్ అసిస్టెంట్ జంకే శ్రీకాంత్ , మున్సిపల్ బిల్ కలెక్టర్ కొత్తపల్లి రాజు తో సహా మొత్తం 12 మంది పై కొత్తపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కాగా, అందులో నలుగురిని రిమాండ్ కు తరలించారు. కరీంనగర్ బ్యాంకు కాలనీకి చెందిన దొమ్మటి యుగంధర్ 39, 2020 వ సంవత్సరం మార్చి నెలలో రేకుర్తి సర్వే నెంబర్ 16 లో 711 చదరపు గజాల ఇంటి స్థలాన్ని తన భార్య దొమ్మటి లలిత పేరిట ప్రతిభ అనే వ్యక్తి నుండి కొనుగోలు చేసారు. అట్టి ఇంటి స్థలంలో ఒక షెడ్డును నిర్మించుకుని మున్సిపల్ అనుమతి కొరకు దరఖాస్తు చేసుకుని మ్యుటేషన్ ప్రక్రియలో ఉండగా , 2021 మార్చి 17 వ తేదీన స్థానిక 18వ డివిజన్ కార్పొరేటర్ భర్త అయిన సుదగోని కృష్ణ గౌడ్ తో పాటు అతని అనుచరులైన గుడి రమణా రెడ్డి, మహ్మద్ ఫెరోజుర్ రెహమాన్, కాంపెల్లి రామాంజనేయులు మరి కొందరు యుగంధర్ ను పిలిచి ఇట్టి స్థలాన్ని ఎందుకు కొనుగోలు చేసావని , అది వారి అధీనంలో ఉందని అదే రోజు సాయంత్రం లోగా 2లక్షల రూపాయలు ఇవ్వకుంటే అట్టి షెడ్డును జేసీబీ తో కూల్చివేస్తామని బెదిరించారన్నారు. వారి బెదిరింపులకు స్పందించకపోవడంతో తెల్లవారేసరికి తన షెడ్డును ధ్వంసం చేసి నేల మట్టం చేసారని, అది చూసి బాధపడిన బాధితుడు అతని స్నేహితుడైన పుల్లూరి శ్రీపతి రావు ను వెంట తీసుకుని సుదగోని కృష్ణ గౌడ్ వద్దకు వెళ్లి అడగగా, డబ్బు చెల్లించని యెడల కూల్చివేస్తానని చెప్పానని తెలిపాడన్నారు. తన భార్య సుదగోని మాధవి స్థానిక కార్పొరేటర్ అని వారి అనుమతి లేనిదే అట్టి స్థలంలో ఇంటిని నిర్మించలేమని బెదిరింపులకు గురిచేసాడని బాధితుడు తెలిపాడు. గత్యంతరం లేక తాను అడిగిన 2 లక్షల రూపాయలకు గాను ఒక లక్ష యాభై వేల రూపాయలు ఇస్తానని ఒప్పుకొని రెండు రోజుల్లో చెల్లించానని , చెల్లించే సమయంలో ఇదే సుదగోని కృష్ణ గౌడ్ ఆ డబ్బును తీసుకుంటూ, ఇంటి నెంబర్ కావాలంటే ఇంటి నిర్మాణ అనుమతి ఇప్పిస్తానని, కానీ అట్టి స్థలం ప్రతిభ అనే వ్యక్తి కి చెందినది కాదని , రేవోజు లక్ష్మీరాజం అనే వ్యక్తిదని అతని నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి వస్తుందని తెలిపాడన్నడు. తరువాత ఇదే కృష్ణగౌడ్ గ్రామపంచాయతీ నుండి ఇంటి నెం. 1-81/ 4/4/4/2/2/1 మరియు మున్సిపల్ ఆఫీసు లో మ్యుటేషన్ చేసిన ప్రాపర్టి ట్యాక్స్ పత్రము బాధితుడైన యుంగందర్ కు ఇచ్చాడని తెలిపారు. తరువాత కొన్ని రోజులకు బేస్మిట్ కట్టడానికి నా భూమిలో ప్రయత్నం చేయగా మళ్లీ కృష్ణాగౌడ్ వారి మనిషి ఫిరోజ్ ఖాన్లు వచ్చి కట్టవద్దు అని ఆపి బెదిరించినారని , తన పక్క స్థలం లో గుర్రం రాజి రెడ్డి అనే వ్యక్తి బేస్మెంట్ నిర్మిస్తుండగా, అతనెలా నిర్మించగలుగు తున్నాడోనని అడగగా ఇక్కడ గల మొత్తం ఒక ఎకరం ల్యాండ్ మొత్తం కృష్ణ గౌడ్ కి చెందిన రేవోజు లక్ష్మీరాజం కు చెందినదని , అట్టి స్థలాన్ని కొత్త జైపాల్ రెడ్డి 1 కోటి 20 లక్షల రూపాయలకు అగ్రిమెంట్ చేసుకున్నాడని, కొత్త జైపాల్ రెడ్డి అనుచరడైన గుర్రం రాజి రెడ్డి పేరిట వున్నదని, అదే స్థలం కావాలంటే గుంటకు 05 లక్షల రూపాయలు వారికి చెల్లించాలని లేని యెడల అట్టి స్థలంలో వారి అనుమతి లేకుండా ఎటువంటి నిర్మాణం చేపట్టనివ్వమని బెదిరింపులకు గురిచేశారని గత్యంతరం లేక బాధితుడైన దొమ్మటి యుగంధర్ 05 లక్షలు అతని పక్క ప్లాట్ యజమాని ఉజ్జయిని గంగాధర్ 02 లక్షల రూపాయలు కొత్త జైపాల్ రెడ్డి కి ఇవ్వగా అతని అనుచరుడైన గుర్రం రాజిరెడ్డి పేరిట అగ్రిమెంట్ చేపించారని బాధితుడు తెలిపారు. వారి వద్ద వున్న డాక్యుమెంట్‌లు జిరాక్స్ కాపీలు తీసుకుని పరిశీలించగా అవి రేవోజు లక్ష్మీరాజం పేరిట గల నకిలీ అంతిమపట్టాతో పాటు, నాలా మార్పుగా గుర్తించామని, మోసపోయామని గ్రహించిన బాధితులు డబ్బు తిరిగి ఇవ్వమని కోరగా అడ్వాన్సు డబ్బులు ఇవ్వలేదని , విసుగుచెందిన బాధితుడు కోర్టులో ఇంజంక్షన్కై సివిల్ కేసు వేయగా ఇంజంక్షన్ ఆర్డర్ కూడా వచ్చినదని, అది గ్రహించిన కృష్ణగౌడ్ , కొత్త జైపాల్ రెడ్డిలు ఇంజంక్షన్ ఇచ్చిన దానిని రద్దు చేయుటకు కృష్ణాగౌడ్ తన భార్య సుధగోని మాధవి 18వ డివిజన్ కార్పోరేటర్ ద్వారా మున్సిపల్ కార్పోరేషన్లో దరఖాస్తు ఇప్పించి గతంలో మాకు కృష్ణాగౌడ్ ఇప్పించిన ఇంటి నెంబరు రద్దు చేసించినారు. ఇంతలో అక్కడ ఎటువంటి ఇల్లు లేకున్నను మున్సిపల్ ఆర్.ఐ. శ్రీకాంత్ మరియు బిల్ కలెక్టర్ కొత్తపల్లి రాజు అట్టి ఎకరం భూమిలో షెడ్లు ఉన్నట్లుగా చూపించి రేవోజి లక్ష్మీరాజంకు అనుకూలంగా నివేదిక ఇచ్చి. మున్సిపల్ నుండి 14 ఇంటి నెంబర్లు మంజూరు చేయించి వాటి ఆధారంగా అట్టి భూమిని నా భూమితో పాటుగా అందాజ లక్ష్మీరాజం, కృష్ణాగౌడ్, కొత్త జయపాల్ రెడ్డి అనుచరుల తోపాటు రాజేశ్వరి దేవి మరికొందరిపై, మొత్తం 14 డాక్యుమెంట్లు ఒకేరోజు తప్పుడు పత్రాలతో రేవోజి లక్ష్మీరాజం అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినాడు. అట్టి రిజిస్ట్రేషన్లపై లక్ష్మీరాజం కొడుకులు పరిపూర్ణాచారి, రాఘువాచారిలు తప్పుడు సాక్షి సంతకములు చేసినారని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో ఐపీసీ పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ జరపగా, అందులో నలుగురు నిందితులైన లను కోర్టులో హాజరు పరచగా, మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించగా, కొత్తపల్లి పోలీసులు నలుగురు నిందితులని జైలుకు తరలించారు.

## ఎండ పేరు చెప్పి రైతులకు టోకరా



దీనిపై మిల్లర్లను సంప్రదిస్తే కొనుగోలు కేంద్రంలో జోకిన సంచి మిల్లులకు వచ్చేసరికి బరువు తగ్గుతుందని పేర్కొంటున్నారు. లారీ అన్‌లోడ్ కాక మిల్లు దగ్గర రెండు, మూడు రోజులు ఉండాల్సి వస్తున్నది. దీని వల్ల ఎండకు వడ్ల బరువు 200 గ్రాముల నుంచి 300 గ్రాముల వరకు తగ్గుతుందని మిల్లరు చెబుతున్నారు. అలా చూసుకున్నా బస్తా బరువు 750 గ్రాములు అదనంగా జోకుతున్నారు. అలాంటప్పుడు బస్తాలకు బస్తాలు బరువు ఎందుకు తీస్తున్నారన్నది అర్థం కావడం లేదు.

కేంద్రాల నిర్వాహకులపై భారం... జిల్లాలో కొనుగోలు కేంద్రాల నిర్వహణ గందరగోళంగా ఉన్నది. మంచిర్యాల నియోజకవర్గంలో డీసీఎంఎస్, పీఏసీఎస్ కేంద్రాల స్థానంలో ఐకేపీలకు సెంటర్లు ఇచ్చారు. బెల్లంపల్లి, చెన్నూర్ నియోజకవర్గాల్లో సెంటర్ల ఇన్‌చార్జిలను మార్చారు. కొత్తగా వచ్చిన నిర్వాహకుల వద్ద మాయిశ్చర్ మిషన్లు, కాంటాలు, ట్యాబ్‌లు లేవు. వాస్తవానికి ఇవన్నీ మార్కెటింగ్ శాఖ సరఫరా చేయాలి. కానీ గతంలో అందజేసిన దృష్ట్యా కొత్తవి ఇవ్వలేదు. పాత నిర్వాహకులు తిరిగి ఇవ్వకపోవడం, మిషన్లు పాడైపోవడంతో కొత్తగా కొనాల్సిన పరిస్థితి. మాయిశ్చర్ మిషన్‌కు రూ. 5,500, కాంటాకు రూ. 10 వేలు, ట్యాబ్‌కు రూ. 20 వేలు వరకు ఖర్చు అవుతున్నాయి. మొత్తంగా రూ. 35 వేల నుంచి రూ. 40 వేలు సొంతంగా పెట్టుకోవాల్సి వచ్చిందని కొత్తగా కొనుగోలు కేంద్రాలు నిర్వహిస్తున్న ఇన్‌చార్జిలు వాపోతున్నారు. దీనికి తోడు కొనుగోలు కేంద్రాల్లో జోకిన రైతుల బస్తాలను మిల్లర్లు తగ్గిస్తున్నారు. దీంతో రైతులకు సమాధానం చెప్పుకోలేక ఇన్‌చార్జిలు లబోదిబోమంటున్నారు.

## రాయల తరపున నామినేషన్లు సమర్పించిన కాంగ్రెస్ నాయకులు...!

### హాజరైన నేలకొండపల్లి ఖమ్మంతాజా మాజీ ప్రతినిధులు..!!



**పాలేరు ఏప్రిల్ 24(నినాదం న్యూస్)** లోక్ సభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని 17-ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాయల నాగేశ్వరరావుకి చెందిన రెండు సెట్ల నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందించారు.ముహూర్త సమయానికి రాయల నాగేశ్వరరావు తరుపున కాంగ్రెస్ పార్టీ నాయకులు నామినేషన్ వేశారు..ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, మొక్క శేఖర్ గౌడ్, బచ్చలికూరి నాగరాజు, చిలకాల రామక్రిష్ణ,కేతినేని వేణు,ఈవూరి శ్రీనివాసరెడ్డి, అమ్మపాలెం యంపిటిసి బాణోతు అనూష,ఆకూల శేఖర్,ధీరవత్ ఆనంద్, యడవల్లి నాగరాజు, గార్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

## యుపిఎస్సి ర్యాంకును సాధించిన ఎస్ఎఫ్ఎస్ స్కూల్ విద్యార్థిని

### రావూరి సాయి అలేఖ్యకు శుభాకాంక్షలు తెలిపిన ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ యాజమాన్యం



**పాలేరు ఏప్రిల్ 24(నినాదం న్యూస్):** నేలకొండపల్లి: మండలంలోని ఎస్ఎఫ్ ఎస్ స్కూల్లో ప్రాథమిక విద్యనభ్యసించిన రావూరి సాయి అలేఖ్య అనే విద్యార్థికి యూపీఎస్సీ 938వ ర్యాంక్ సాధించింది.దీనితో బుధ వారం స్కూలు యాజమాన్యం అలేఖ్యకు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. తమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థికి ఈ ర్యాంకు రావడం పట్ల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేశారు.ఇటీవల ప్రకటించిన యుపిఎస్సి ఫలితాల్లో ర్యాంక్ సాధించిన రావూరి సాయి అలేఖ్యను ప్రజలకు మంచి సర్వీసును అందించాలని కోరారు. సమాజానికి సేవ చేయాలనే తపన,పట్టుదలతో ర్యాంకు సాధించిన అలేఖ్య తో పాటు తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యం ఫోన్ ద్వారా అభినందించారు.మధిర టౌన్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న రావూరి ప్రకాశ్‌రావు, పద్మశ్రీ దంపతుల కుమార్తె అలేఖ్య ప్రాథమిక విద్య ఖమ్మంలోని త్రివేణి స్కూల్, తల్లాడ, నేలకొండపల్లి, కొత్తూరులోని ఎస్ఎఫ్ఎస్ ప్రైవేట్ స్కూళ్లలో పూర్తిచేశారు. తండ్రి ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాల్లో చదివిన ఆమె ఇంటర్మీడియట్ విజయవాడలోని శ్రీచైతన్య కాలేజీలో, ఉస్మానియా యూని వర్సిటీ బీఏ పూర్తిచేశాక వారణాసిలోని బెనారస్ యూనివర్సిటీ నుంచి రూరల్ డెవలప్‌మెంట్‌లో పీజీ చదివి గోల్డ్‌మెడల్ సాధించారు. అనంతరం హైదరాబాద్‌లో సివిల్స్ కోచింగ్ తీసుకున్నారు.దీనితో మండల ప్రజలు అలేఖ్యను అభినందిస్తున్నారు.

## విద్యుత్ శాఖ ఏయి ఇంట్లో ఏసీబీ సోదాలు

**అల్వాల్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** విద్యుత్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తు సస్పెన్షన్ లో ఉన్న, అల్వాల్ నివాసం ఉండే అనిల్ కుమార్ ఇంట్లో బుధవారం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనిల్ కుమార్ నివాసంలో 34 లక్షల రూపాయలు నగదు, 20 తులాల బంగారంతో పాటు కోటి రూపాయల విలువైన స్థిరాస్తుల దస్తావేజులను గుర్తించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఏసీబీ డిఎస్పి ఆనంద్ నేతృత్వంలో అల్వాల్ బొల్లారంలోని అనిల్ కుమార్ నివాసంలో ఉదయం నుండి సోదాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 2023 ఫిబ్రవరిలో కీసరలో పనిచేస్తున్న సమయంలో ఏసీబీ అధికారులకు పట్టుబడినట్లు వెల్లడించారు. ఏసీబీకి పట్టుబడిన అనంతరం జరిగిన విచారణలో ఆయన ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న సమాచారంతో ఇంట్లో సోదరులు నిర్వహించినట్లు ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు. అనిల్ కుమార్ ను విచారిస్తున్నట్లు ఏసీబీ డిఎస్పీ ఆనంద్ వెల్లడించారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఆ విషయమై వారి బంధువుల ఇళ్లలో కూడా సోధాలు నిర్వహిస్తామని తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన విజయ్ రాథోడ్



**మహేశ్వరం, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** కడ్తాల్ మండలంలోని నార్లకుంటా తండా గ్రామపంచాయతీకి చెందిన నేనావత్ కొంటి-కిషన్ నాయక్ కుమార్తె రాణి వివాహానికి కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్.మేడిగడ్డ తండా మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ హాజరై బుధవారం మైసిగండి లో ఉన్న ఆర్.పీ సైన్ కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో రఘు నాయక్.రాజు నాయక్.శ్రీను నాయక్.సిద్దు నాయక్.కుమార్ నాయక్.నరేష్ నాయక్ స్థానిక నాయకులు కార్యకర్తలు నాయకులు సభ్యులు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## వివాహానికి హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు..!



**పాలేరు ఏప్రిల్ 24(నినాదం న్యూస్):** పాలేరు కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు నెలకొండపల్లి మండల ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు జెర్రీ పోతుల సత్యనారాయణ వివాహం నేలకొండపల్లి సీతారామ ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి కొమ్మూరి నరేష్ పోలూరి రమేష్ యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి సైదులు తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- ఇంటి వద్ద ఓటింగ్ నిర్వహణకు బృందాలను సన్నద్ధం చేయాలి
- ప్రతి ఓటరుకు ఓటర్ స్లిప్పు అందేలా చర్యలు
- జిల్లా ఎన్నికల అధికారులతో సీఈవో వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)** పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని సీఈఓ వికాస్ రాజ్ తెలిపారు. వేసవిలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్లకు నీడ సౌకర్యం కల్పించాలన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్క్రూటీని, బ్యాలెట్ పేపర్ ముద్రణ, హెూం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈఓ వికాస్ రాజ్ మాట్లాడుతూ గురువారం నామినేషన్ల చివరి తేదీ కావడంతో అభ్యర్థుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉందన్నారు. ప్రతి అభ్యర్థికి నామినేషన్ వేసే అవకాశం కల్పించాలన్నారు. ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటీని ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం నిర్వహించాలన్నారు. ఖచ్చితమైన కారణాలు ఉంటే మాత్రమే నామినేషన్ తిరస్కరించాలన్నారు. ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలు అందించాలన్నారు. ప్రతి ఓటరుకు స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంటి వద్ద నుంచి దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ల ఓట్ల స్వీకరణకు అవసరమ బృందాలను ఏర్పాటు చేయాలనాన్నారు. షెడ్యూల్ రూపొందించి సమాచారం దరఖాస్తుదారులకు అందించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదుకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ సిద్దం చేయాలని అన్నారు.

మే 13న ప్రశాంతంగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలన్నారు. అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని, పోలింగ్ ప్రక్రియలో ఈవీఎం యంత్రాలు ఇబ్బందులకు గురైతే వెంటనే రిజర్వ్ ఈవిఎం యంత్రాలను సెక్టార్ అధికారులు మార్చే విధంగా సన్నద్ధంగా ఉండాలని అన్నారు.

# రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన శివాని జూనియర్ కాలేజ్

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)** తెలంగాణ ఇంటర్మీడియట్ 2024 ఫలితాలలో హనుమకొండ జిల్లాలోని శివాని జూనియర్ కళాశాల కు చెందిన ప్రథమ సంవత్సర ఎంపీసీ విభాగానికి చెందిన చీర్ల సైజ అనే విద్యార్థి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించడం జరిగినది. ఈ విద్యార్థిని పదవ తరగతి వరకు మోడల్ స్కూల్లో చదివి ఆ తర్వాత ఇంటర్మీడియట్ విద్య కొరకు హనుమకొండ లోని శివాని జూనియర్ కళాశాలను ఎన్నుకోవడం జరిగినది. కళాశాలలో జరిగిన ప్రెస్ మీట్ లో చీర్లా శైజ అనే విద్యార్థిని అధ్యాపకుల యొక్క ప్రోత్సాహంతో కష్టపడి ఈ ప్రథమ ర్యాంకు సాధించడం చాలా సంతోషంగా ఉన్నదని, ఆమె ఆనందాన్ని వ్యక్తం చేసినారు. విద్యార్థిని తల్లిదండ్రులు మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు మండలంలో ఉన్న పొక్కూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో పుట్టి, వ్యవసాయ పని చేసుకుంటూ జీవనం సాగిస్తూంటారు. అయినప్పటికీ విద్యార్థిని చీర్లా సైజా కష్టపడి చదివి రాష్ట్రస్థాయిలో ప్రథమ ప్రథమ ర్యాంకు సాధించినందుకు చాలా సంతోషంగా




ఉన్నదని నాకు ఈ ర్యాంకు రావడానికి కారణమైన అధ్యాపకులకు, మా శివాని కళాశాల యాజమాన్యం కు నా ప్రత్యేకమైన ధన్యవాదాలు, తెలియజేసినారు.

# రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ ర్యాంకు సాధించిన షైన్ విద్యాసంస్థలు




**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ఇంటర్ మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ఎంపీసీ, బైపీసీలలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించి, కార్పొరేట్ విద్యాసంస్థలకు సామాన్యంగా ఫలితాలను అందజేయడం జరిగినదని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు ఈ రాజేంద్ర కుమార్ మూగుల రమ, షైన్ రెసిడెన్షియల్ స్కూల్ క్యాంపస్ డైరెక్టర్ జే శ్రీనివాస్, ఐఐటి కోఆర్డినేటర్ మూగుల రమేష్ యాదవ్ సంయుక్తంగా తెలియజేశారు. బుధవారం విడుదల చేసిన ఇంటర్ మొదటి రెండవ సంవత్సర ఫలితాలలో షైన్ జూనియర్ కాలేజీ రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం చాలా సంతోషకరముగా ఉందని వారు పేర్కొన్నారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి ఇంటర్మీడియట్ విద్యలో అత్యున్నమైనటువంటి శిక్షణను వరంగల్ జిల్లా లో అందించడం జరుగుతుందని వారు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్ ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి రాష్ట్రస్థాయిలో ఎంపీసీ మొదటి సంవత్సరంలో ఆరు సంజయ్ 468, ఎం వరుణ్ సందేశ్ 467, జి వికాస్ 467, ఏడుగురు విద్యార్థులకు 466 మార్కులు, 8 మంది విద్యార్థులకు 465 మార్కులు, బైపిసి మొదటి సంవత్సరంలో కె సహస్ర 436, డి ఇందు 436, వై చందన 436, ఈ సాహితీ 436, బి సాయి నివేదిత 436, ఎస్ సాయి ప్రశాంతి 436, ముగ్గురు విద్యార్థులకు 435 మార్కులు, ముగ్గురు విద్యార్థులకు 434 మార్కులు, ఇద్దరు విద్యార్థులకు 430 మార్కులు, రెండవ సంవత్సరం ఎంపీసీలో వి సరయూ 992, ఈ వేద 987, ముగ్గురు విద్యార్థులకు 986 మార్కులు, బైపీసీలో టీ ఉమా ప్రియ 991, బి శ్రీ పూజ 990, సాధించిన విద్యార్థులను అభినందించారు. రెండవ సంవత్సరం ఎంపీసీలో 970 మార్కులకు పైగా 25 మంది విద్యార్థులు, 960 కి పైగా 20 మంది విద్యార్థులు, అలాగే మొదటి సంవత్సరం ఎంపీసీలో 460 కి పైగా మార్కులు 45 మందికి పైగా, 15 మందికి పైగా 430కి పైగా మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో షైన్ విద్యాసంస్థల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మారబోయిన రాజు గౌడ్, కొత్తకొండ శ్రీనివాస్ గౌడ్, ప్రవళిక, అధ్యాపక బృందము, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్‌లో ప్రముఖ నాయకులు హస్తంలో చేరిక



**రామగిరి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)** కమాన్ పూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. ప్రముఖ నాయకులు బుధవారం కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అధ్యక్షతన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మరియు సయ్యద్ సయీద్ అన్వర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి కోఆప్షన్ సభ్యుడు ఇంతియాజ్ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు గడప కృష్ణమూర్తి టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి దామెర సంపత్ మాజీ సింగల్ విండో చైర్మన్ సుతారి రాజేందర్ గుండారం గ్రామ శాఖ అధ్యక్షుడు కిషన్ ఆది వరహాస్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ పిడుగు అంజి మాజీ వార్డు సభ్యులు కాస రవి, అమీర్ ఖాన్, సీనియర్ టిఆర్ఎస్ నాయకులు బొల్లెపల్లి లక్ష్మయ్య గౌడ్, ఇరుగురాళ్ల చందర్, నక్క శంకర్, మల్యాల తిరుపతి, కందుల మధు, అంబటి కనకయ్య, పొన్నగంటి రాయనరసు, దాసరి రామస్వామి, గుడిసెల స్వామి, దాసరి రామచందర్, గంధం కృష్ణ, మాదాసు లింగయ్య, కూనమల్ల రాయనారసు, దాసరి రామచందర్, భోగి మహేందర్, కమాన్ పూర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నీల రాజయ్య, అనవేన లక్ష్మీరాజం, బోనగాని వీరయ్య, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి శ్రీధర్ బాబు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి యాదవ్, ఇనగంటి బాస్కర్ రావు, కోలేటి మారుతి, అన్వర్, సయ్యద్, ఇక్బాల్, గాండ్ల మోహన్, మల్యాల తిరుపతి, రంగు సత్యం, ఆకుల ఓదెలు, శిలారపు మల్లయ్య, ఆడపు రమేష్, ముస్తాక్ మాజీ కో ఆప్షన్ రాఫీక్, సాయిరామ్ గౌడ్, మహేష్ గౌడ్, గట్టయ్య, రాఫీక్, శోహెల్ లల్లు, కృష్ణమూర్తి, అప్సర్, మల్యాల తిరుపతి, వెంకటేష్, అంబీర్, శ్రీనివాస్, బూంపెల్లి మల్లేష్, రాజేందర్, భూంపెల్లి రాజయ్య, తొగరి అశోక్, పిడుగు నరసయ్య, పిడుగు శంకర్, పిడుగు స్వామి, దామెర సంపత్, బిల్లా కృష్ణ, అనవేన వేణు తదితరులు పాల్గొన్నారు.

## శివరామకృష్ణ భజన మండలి సభ్యులకు సన్మానం



**రామగిరి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)** కల్వచర్ల గ్రామంలోని 700 సంవత్సరాల పురాతనమైన శ్రీ ఉమామహేశ్వర ఆలయంలో శివరామకృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో తేది 17-04-24 నుండి ప్రారంభమైన నేటితో ముగుస్తున్న సప్తహ భజన కార్యక్రమం ఏడు రోజులపాటు నిర్విరామంగా భజన చేసి విజయవంతం చేసిన శివరామకృష్ణ భజన మండలి సభ్యులను మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, మేకల మారుతి ఆధ్వర్యంలో బుధవారం సభ్యులందరినీ ఘనంగా సన్మానించడం జరిగింది. గ్రామ ప్రజల క్షేమం కోసం సప్తహ కార్యక్రమం ఏర్పాటుచేసి ఏడు రోజులపాటు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పినందుకు సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ , భవిష్యత్తులో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని వాటికి మా యొక్క సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెంచాలి

◆ సర్దార్ రవీందర్ సింగ్ మాజీ సివిల్ సప్లై చైర్మన్



**కరీంనగర్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన దాన్యంకు తేమశాతం తక్కువగా ఉందని సాకులు చెబుతూ కొనుగోలు చేయడం లేదు ఎన్నికల ముందు ప్రతి గింజ కొంటాం అనీ మోసం చేశారు.కొనుగోలు కేంద్రం వద్ద ప్రాథమిక సౌకర్యాలు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్స్,సూది సదుపాయాలు లేకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం తడుస్తోంది దీంతో వడ్లను మళ్లీ మళ్లీ ఎండబోయడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద జరుగుతున్న జాప్యం వల్ల గత్యంతరం లేక రైతులు అకాల వర్షాలకు, తేమ శాతం ఎక్కువవుందని మిల్లర్లు ప్రభుత్వం కుమ్మక్కు అయి మినిమమ్ సపోర్ట్ ప్రైస్ కి తక్కువగా వ్యాపారులకు రైతులు తెగ నమ్ముకుంటున్నారు.చాలా ప్రాంతాల్లో క్వింటాలకు 1800 రూపాయలు చొప్పున రైతులు అమ్ముకుంటున్నారు. ఎన్ని కొనుగోలు కేంద్రాల్లో దాన్యం కొంటున్నారో వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలి డిమాండ్ చేశారు.అలాగే ఇప్పటికైనా వ్యాపారులు కొనటున్నటువంటి ధాన్యం ఎక్కడికి పోతుందో విచారణ చేయాలి అలాగే, కొనుగోలు కేంద్రాల వద్ద కావాల్సిన ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు ధాన్యం తడువకుండా ఉండేందుకు పెద్ద మొత్తంలో టార్పాలిన్లు రైతులకు అందించాలి యుద్ధ ప్రాతిపదికన అవసరమైన హమాలీలను కేటాయించి ఎటువంటి కొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేయాలి లేదా ఎన్నికల తరువాత ప్రభుత్వన్ని ఎక్కడికి అక్కడ నిలదీస్తామని హెచ్చరించిన రవీందర్ సింగ్ ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, కెమసారం తిరుపతి, మేకల చంద్రశేఖర్ యాదవ్, విద్యార్థి నాయకుడు చైతన్య, తూల భాస్కర్ రావు, జయంత్, తదితరాలు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర చెక్‌పోస్ట్‌ను సందర్శించిన కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దులోని బార్డర్ చెక్ పోస్ట్ ను కాటారం డిఎస్పి, రామ్మోహన్ రెడ్డి సందర్శించారు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్ట్ వద్ద ఇరు రాష్ట్రాల వాహన రాకపోకలు రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించారు. డీఎస్పీ సూచనల మేరకు ఎస్సై భవాని సేన్ పోలీస్ సిబ్బందితో మద్యం డబ్బు నిషేధిత గంజాయి ఆయుధాలు తరలిపోకుండా తగు చర్యలు చేపట్టారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణకు వచ్చిపోయే వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానితులు విచారించి వదిలేశారు. కాళేశ్వరంలోని ఆటో యూనియన్ డ్రైవర్లకు స్థానిక పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ ఇచ్చారు ప్రతి వాహనదారుడు డ్రైవర్ యూనిఫామ్ ధరించాలని వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్ డ్రైవింగ్ లైసెన్స్ ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని అన్నారు ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ విధిగా పాటించాలని లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనుకాడమని హెచ్చరించారు వారి వెంట ఎస్సై భవాని సేన్ సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు ఉన్నారు.

# అభ్యర్థిని కూడా ప్రకటించుకోలేని అసమర్థులా నన్ను ఓడించేది..?

### కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
ఇక్కడున్న కొందరు నోటి దురద ఉన్న కాంగ్రెస్ నాయకులు దేశం, ధర్మం గురించి మాట్లాడితే నాకేం పనిలేదని కించపర్చేలా మాట్లాడుతున్నరు. మరి ముఖ్యమంత్రి ఎక్కడికిపోయినా దేవుడి మీద ఒట్టేసి హామీలను అమలు చేస్తానంటున్నడు. గద్వాల పోయి జోగులాంబ అమ్మవారి మీద ఒట్టేస్తరు. యాదాద్రి పోయి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టేస్తరు..వరంగల్ పోయి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టేస్తరు.. వాళ్లు మాట్లాడితే కరెక్టట. నేను మాట్లాడితే తప్పట ఇదేం న్యాయం?. నేను వాళ్ల లెక్క దేవుడిపై ఒట్టేసి హామీలు అమలు చేయకుండా మోసం చేయడం లేదు. దేశం కోసం, ధర్మ రక్షణ కోసం పోరాడుతున్న అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా నేటికీ తేల్చుకోలేని నాయకులు తనను ఓడిస్తానని బీరాలు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు."ఇక్కడున్నాయన పార్టీకి, సీఎంకు చెప్పకుండా వెలిచాల రాజేందర్ ను తీసుకుపోయి నామినేషన్ వేయిస్తడు. ఈ విషయం తెలిసి సీఎం, హైకమాండ్ గరం అయితున్నరు. ఇయాళ పోటీగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కూడా నామినేషన్ వేస్తడట.. రేపే నామినేషన్లకు ఆఖరు తేదీ. ఇప్పటి వరకు



అధికారికంగా కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తేల్చుకోలేకపోతున్న నేతలు నాపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఈరోజు చొప్పదండి విచ్చేసిన బండి సంజయ్ కు బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం మంద శ్రీరాం ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. వారందరికీ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని,బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను, కేంద్రంలోని నరేంద్రమోదీ సహకారంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని కోరుతున్నా.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను నమ్మి ఓటేసి ప్రజలు మోసపోయారు. నరేంద్రమోదీ హామీలివ్వకుండా అధికారంలోకి వచ్చినా ప్రజలకు అవసరమైనవన్నీ చేస్తున్నడు. మోదీ చేసిందే చెబుతారు. చెప్పిందే చేస్తారు.ఇక్కడున్న కొందరు నోటి దురద ఉన్న కాంగ్రెస్ నాయకులు బండి సంజయ్ దేశం, ధర్మం గురించి దేవుడి గురించి మాట్లాడితే ఆయనకేమీ ఏమీ పనిలేదు. దేశం, ధర్మమంటూ మత రాజకీయాలు చేస్తున్నాడని విమర్శిస్తారు. మరి కాంగ్రెస్ ముఖ్యమంత్రి దేవుడి మీద ఒట్టేసి హామీలను అమలు చేస్తానంటున్నడు. జోగులాంబ అమ్మవారి మీద ఒట్టేస్తరు. యాదాద్రి లక్ష్మీ నర్సింహస్వామి మీద ఒట్టేస్తరు..వరంగల్ పోయి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టేస్తరు.వాళ్లు మాట్లాడితే కరెక్టట. నేను మాట్లాడితే తప్పట ఇదేం న్యాయం.కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో నేటికీ తెలియదు. ఒకాయన పార్టీకి, సీఎంకు చెప్పకుండా వెలిచాల రాజేందర్ ను తీసుకుపోయి నామినేషన్ వేయించాడట. ఈ విషయం తెలిసి సీఎం, హైకమాండ్ గరం అయ్యిందట. ఇయాళ అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కూడా నామినేషన్ వేస్తడట. రేపే నామినేషన్లకు ఆఖరు తేదీ. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తేల్చుకోలేకపోతున్న నేతలు బీజేపీని ఓడిస్తామని బీరాలు పలుకుతుంటే నవ్వొస్తుంది.అన్నారు.

# వైభవంగా ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రతిష్టాపన ఉత్సవాలు

**జమ్మికుంట, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన బుధవారం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హుజరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ఆలయ అభివృద్ధి కొరకు లక్ష రూపాయల విరాళం అందజేశారు. అనంతరం కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ గౌడ్ అన్నల కులదైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రతిరోజు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పొట్టకూటికోసం కులవృత్తి చేసుకుంటున్న గౌడ్ కులస్తులను కాపాడేది వారి కుల దైవమైన శ్రీ ఎల్లమ్మ తల్లి అని ఆయన అన్నారు. అలాంటి అమ్మవారి ఆలయాన్ని పోతిరెడ్డిపల్లి గ్రామంలో నిర్మించి న గౌడ కులస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని భవిష్యత్తులో ఆలయ అభివృద్ధి కొరకు మరింత సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమాలలో గౌడ కులస్తులందరూ కూడా ఆలయ ఆవరణంలో వేద పండితుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా సామూహిక విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి గౌడ కులస్తుల కుటుంబ సభ్యులు అందరూ నూతన వస్త్రాలు ధరించి ఆచార సాంప్రదాయాల తో ఆలయ ప్రాంగణానికి డప్పు చప్పుల తో చేరుకున్నారు. అనంతరం అమ్మవారి విగ్రహాన్ని సుందరంగా అలంకరించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి నాయకులు ముసిపట్ల తిరుపతిరెడ్డి పోతిరెడ్డిపల్లి గ్రామ గౌడ సంఘ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో శ్రీవాణి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం

**సుల్తానాబాద్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
ఇంటర్ ప్రథమ ద్వితీయ సం,ఫలితాలలో శ్రీవాణి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు.ఈ మేరకు సుల్తానాబాద్ మం డల కేంద్రంలోని శ్రీవాణి జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరాలలో ఎంపీ సీ, బైపిసి,సిఇసి గ్రూపుల్లోచదువుతున్న విద్యా ర్థులు టాప్ మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధిం చారు. వారిలో ఎంపీసీ ఫస్ట్ ఇయర్ శివకుమార్ రేగడి మద్ది కుంట 465/470,నేహా వర్మ రాము లపల్లి 462/470 అలాగే బైపీసీలో నజీమ్ సు ల్తానాబాద్,430/440, సిఈసీ ఫస్ట్ ఇయర్లో సమీర్ సుల్తానాబాద్ 478/500,వీర్ల వరలక్ష్మి ప్రసన్న కొలనూరు462/500,పి అవినాష్ కట్నపల్లి 951/1000, ఎంపీసీ లోసబిహా941/ 1000, అ




త్యుత్తమ మార్కులు సాధించారు. విజయకేత నం ఎగరవేసిన విద్యార్దులకు కళాశాల చైర్మన్ డాక్టర్ రేకులపల్లి విజయ, సెక్రటరీ కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక డైరెక్టర్ రేకులపల్లి సుష్మ, ప్రి న్సిపల్స్,బాలసాని శ్రీనివాస్,బండారి కమలాకర్ అధ్యాపక బృందం సిబ్బంది అభినందనలు శు భాకాంక్షలు తెలిపారు. అత్యుత్తమ ఫలితాలు సా ధించిన సందర్భంగా కళాశాల ఎదుటటపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు.

# భారీ ర్యాలీతో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి నామినేషన్

- దేశంలోనే అత్యధిక మెజార్టీతో రఘువీర్ రెడ్డిని గెలిపిస్తాం..
- జిల్లా సమగ్ర అభివృద్ధికి ఎంపీ గెలుపే కీలకం...



**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
దేశంలోనే అత్యధిక మెజారిటీతో నల్గొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి ని గెలిపించి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీకి కానుకగా ఇవ్వాలని జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డిలు పిలుపునిచ్చారు. బుధవారం నల్గొండ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి బుధవారం భారీ ర్యాలీతో తరలివెళ్లి నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారికి చేశారు.. అంతకుముందు కుందూరు రఘువీర్ రెడ్డి నల్గొండ పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివేకానంద విగ్రహం దగ్గర నుండి క్లాక్ టవర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.. ర్యాలీ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లమాధ ఉత్తంకుమార్ రెడ్డి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, కొందరు జయవీర్ రెడ్డి.బాలు నాయక్. సిపిఐ పార్టీ రాష్ట్ర సహా కార్యదర్శి పల్ల వెంకటరెడ్డి.సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగ యాదవ్, దిరావత్ స్కైలబ్ నాయక్ ,మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింగ్ వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు పైడిమర్రి నరసింహా రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు దండ ప్రభాకర్ రెడ్డి ,ఓబీసీ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ మెరుగు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్,అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీ హైస్కూల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం

**చౌటుప్పల్, ఏప్రిల్ 25 (నినాదం న్యూస్)**
ట్రినిటీ హైస్కూల్లో జరిగిన జ్ఞాన యాత్ర (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కార్యక్రమంలో ఈ విద్యా సంవత్సరంలో నేర్చుకున్న కృత్రిమ మేదతో ప్రయాణిస్తున్న ప్రపంచంతో విద్యార్థినీ విద్యార్థులు మమేకమవ్వాలని వారు చేసిన ప్రయోగాలను ప్రదర్శించి విచ్చేసిన తల్లిదండ్రులకు సవివరంగా వాటి పనితీరును వివరించడాన్ని చూసిన తల్లిదండ్రులు అబ్బుర పోయారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ, ప్రపంచంలో ఇప్పటికీ కృత్రిమ మేధాతో పని చేస్తున్న రోబోట్స్ సెల్ ఫోన్, ఆపరేషన్,థియేటర్స్, టోల్గేట్స్ వివిధ హోటల్స్ లో ఫుడ్ సప్లై కి వాడుతున్నారని భారత ప్రభుత్వం నూతన విద్యా విధానంలో 2025 తర్వాత ఆర్టిఫిషియల్ కృత్రిమ మేధని జోడించారు. కానీ మన పాఠశాల యందు మూడో తరగతి నుంచి ఈ విద్య సంవత్సరంలోనే (2023) ప్రవేశపెట్టి విద్యార్థిని విద్యార్థులకు బోధించి వారు నేర్చుకున్నది ప్రదర్శించడంలో సఫలీకృతం అవ్వడం సంతోషంగా ఉన్నదని అన్నారు.ఈ కుత్రిమ మేధా సబ్జెక్టుని ఇప్పటివరకు ఇంజనీరింగ్



విద్యాసంస్థల్లో మాత్రమే అభ్యసించుచున్నారు. ఆ విద్యను మన పాఠశాలలో నేర్పడం సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమాన్ని ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ కే.వి.బి.కృష్ణారావు, ప్రిన్సిపల్, డైరెక్టర్ ఉజ్జిని మంజుల, కృత్రిమ విద్యా సంచాలకులు నందిని గార్లతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్తల శివరాణి, శ్రీవాణి అనూష నీరజ బీడీ మాలిక్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వేముల రామిరెడ్డి ఆశయాలను సాధించాలి

**మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
మాజీ కౌన్సిలర్ సిపిఎం పట్టణ నాయకులు వేముల రాంరెడ్డి ఆశయాలను సాధించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో వేముల రామ్ రెడ్డి వర్ధంతి సభ నిర్వహించారు అంతకముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి యువజన నాయకుడిగా అనేక పోరాటాలు చేశారని పేద ప్రజల సంక్షేమం కోసం ఉద్యమాలు జరిపారని తెలిపారు. హౌసింగ్ బోర్డ్ కౌన్సిలర్గా అనేక సేవలు అందించారని అనారోగ్య కారణాలు రీత్యా ఆయన చనిపోవడం బాధాకరమన్నారు. నిత్యం పేద ప్రజల కోసం పరితపించేవారని ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు ఉద్యమంలో పాలుపంచుకున్నారని, ఎన్ని ఆటుపోటులు ఎదురైనా ఎర్రజెండాను వదిలిపెట్టలేదని గుర్తు చేశారు. ఓట్లు సీట్లు కమ్యూనిస్టు పార్టీలకు ప్రామాణికం కాదని పేద ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యమని చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బిజెపి పార్టీని ఓడించాలని కోరారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్ భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, వరలక్ష్మి, పరుశురాములు, తిరుపతి రామ్మూర్తి, వినోద్ నాయక్, సీనియర్ నాయకులు గాదె పద్మ, రొంది శ్రీనివాస్, గోవర్ధనమ్మ, పాపా నాయక్, రాంచంద్రు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన పాలవరం విద్యార్థి

- స్టేట్ 2వ ర్యాంక్ సాధించిన సురేష్
- సురేష్ ను అభినందించిన గ్రామస్తులు



**కోదాద, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రకటించిన పరీక్షా ఫలితాలలో మొదటి సంవత్సరం చదువుతున్న అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన మట్టపల్లి సురేష్ ఎంపీసీ విభాగం నందు సత్తా చాటి రాష్ట్రంలో రెండవ ర్యాంకు సాధించారు. హైదరాబాదులోని శ్రీ చైతన్య కళాశాలలో చదువుతున్న సురేష్ రాష్ట్రంలో రెండవ ర్యాంకు సాధించడం పట్ల వారి తల్లిదండ్రులు మట్టపల్లి ఉపేందర్, ధనలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిన సురేష్ ను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత విద్యను అభ్యసించి తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## కేసీఆర్ రోడ్డు షోను జయప్రదం చేయండి

- బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి



**చౌటుప్పల్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
భువనగిరి పట్టణ కేంద్రంలో ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం జరిగే రోడ్ షో ను జయప్రదం చెయ్యాలని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ కార్మిక శాఖ మండల అధ్యక్షులు కార్యదర్శులు గ్రామ శాఖ అధ్యక్షులు వివిధ అనుబంధ సంఘాల జిల్లా సాయి మండల స్థాయి కార్మిక నాయకులు పాల్గొని కెసిఆర్ రోడ్ షో మీ జయప్రదం చేయదానికి కార్మికులంతా కదిలి రావాలని పిలుపునిచ్చారు.

## కసితో చదివి ఫస్ట్ ఇయర్ టాపర్ అయ్యాడు



**నూతనకల్, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
మండల కేంద్రానికి చెందిన జాటోత్ రాజేష్ నాయక్ సోమ్లతండ గ్రామం ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపీసీ 440 కి గాను 436 మార్కులు సాధించి టాపర్ గా నిలిచాడు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ తండ్రి వీరన్న, తల్లి లింగమ్మ, ప్రోత్సాహంతో ఆటో నడుపుతూ కార్పొరేట్ కాలేజీలో చదివించడు ఆ కష్టాన్ని చూసి కసితో చదివి ఉన్నత స్థాయి వెళ్లాలనేది నా సంకల్పం పదవ తరగతి నాగార్జున పాఠశాల చదివానని చదువుతోపాటు, క్రమశిక్షణ ఉన్నది. కాబట్టి నేను టాపర్ గా నిలిచాను అన్నారు. హైదరాబాద్ మాదాపూర్ శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ అభ్యసించాడు. భవిష్యత్తులో డాక్టర్ కావాలనేది నా చిరకాల కోరిక మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని తన ఉద్దేశమని రాజేష్ స్పష్టం చేశారు.

## గుడుంబా స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**



రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ కన్నెపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐతేపల్లి గ్రామంలో అక్రమంగా గుడుంబా అమ్ముతున్న వ్యక్తిని అతని వద్ద 8లీటర్ల గుడుంబాను టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు.తదుపరి విచారణ నిమిత్తం నిందితుడు దాసరి సాయికుమార్ ను కన్నెపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు.

## మంచిరామిలో మహిళలకు ఆర్థిక ద్రవ్యోల్బణం అవగాహన కార్యక్రమం



**సుల్తానాబాద్, ఏప్రిల్ 23 (నినాదం న్యూస్)**
పొదుపు ఉజ్వల భవిష్యత్తుకు ఆర్థిక భద్రత ఇ స్తుంది అని జిల్లా మహిళా సాధికారత ఫైనాన్ని యల్ లెట్రసి ఎస్ సంధ్య మహిళలకు పిలుపు నిచ్చారు. ఈ మేరకు సుల్తానాబాద్ మండలం మంచరామి గ్రామంలో పొదుపు ఆర్థిక ఆవశ్య కత పై ఉపాధి కూలీలకు పెద్దపల్లి జిల్లా మహిళ సాధికత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్య క్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి మహి ళ సాధికారత ఫైనాన్షియల్ లిట్రసి ఎస్ సంధ్య హాజరై మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర పథకాలపై అవగాహన కల్పిస్తూ,వాటిని సద్వినియోగం చే సుకోవాలని సూచించారు. అలాగే ఉజ్వల భవి ష్యత్తుకు డబ్బును ఆదాచేయడం తద్వారా భ విష్యత్తు గణనీయమైన సంపద సూచిస్తుందని అన్నారు. అలాగే బాలికల చదువు ప్రాముఖ్య త,సఖి సేవలు,అంగన్వాడి సేవలు, చైల్డ్ హెల్ప్ లైన్ ఫ్రీ నెంబర్స్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సెక్రటరీ అఫ్జల్,ఫీల్డ్ అసిస్టెంట్ కే గట్టయ్య తో పాటు ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి



**మంథని, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
మంథని మండలం బిట్టుపల్లి గ్రామానికి చెందిన జెట్టి కృష్ణ స్వామి ( 35) మంగళవారం రాత్రి వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి విద్యుత్ ఘాతనికి గురై మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం..... జెట్టి కృష్ణ అదే గ్రామానికి చెందిన తోట మల్లయ్య తో మంగళవారం రాత్రి వ్యవసాయ పొలానికి వెళ్లి తిరిగి వస్తుండగా అడవి జంతువుల వేట కొసం ఏర్పాటు చేసిన కరెంటు వైర్ కి కాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మరుసటి రోజు తన బంధువుల ఇంట్లో పెళ్లి ఉండగా కృష్ణ అకాల మరణంతో కుటుంబం శోకసంద్రంలో మునిగింది. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి .భార్య రాధా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మంథని ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు. ఎవరైనా అడవి జంతువుల కొరకు కరెంటు తీగలు పెడితే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## నవగ్రహ ప్రతిష్టాపన మండపానికి భూమి పూజ



**రామగిరి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
కల్వచర్ల గ్రామంలో 700 సంవత్సరాల పురాతనమైన శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో నవగ్రహ విగ్రహాల మరియు మండప నిర్మాణదాత భూసాల కమల సత్యనారాయణ కుమారుడు రమ్య శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన చార్యులు వేణుగోపాలచార్యులు, సాగరాచార్యుల మంత్రోచ్ఛారణ మధ్య అట్టహాసంగా బుధవారం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, ఎంపిటిసి కొట్టే సందీప్, ఆలయ చైర్మన్ కొలిపాక సత్తయ్య, మాజీ సర్పంచ్ గంట పద్మ, దేవ రామస్వామి, రెండ్ల అశోక్, మాజీ వార్డ్ మెంబర్ బుస బాపన్న, బుసల చిన్న రావు,బుస సాయి రాం, డాక్టర్ శరణ్య మారుతి, బుస మల్లయ్య, వొడితల శ్రీనివాస్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా ఎండి. అబ్దుల్ మాలిక్ నామినేషన్..



**కోదాడ, నవంబర్ 24 (నినాదం న్యూస్)**
స్వతంత్ర నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా కోదాడ పట్టణానికి చెందిన ఎండి. అబ్దుల్ మాలిక్ బుధవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మొదటి నామినేషన్ సెట్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మాలిక్ మాట్లాడుతూ ఇండిపెండెంట్ గా ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నానని, ప్రజలు యువతకు అవకాశం ఇవ్వాలని, నేటి రాజకీయాలలో యువకుల ప్రోత్సాహం అవసరమని పేర్కొన్నారు. గత కొన్ని ఏండ్లుగా నల్లగొండ ఎంపీలుగా పాలించిన పాలకులు ఎటువంటి అభివృద్ధి చేయకుండా, కేవలం తమ రాజకీయ పబ్బం గడపడానికి మాత్రమే ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రాంతాన్ని వాడుకున్నారని, అటువంటి నాయకులకు ప్రజలు చరమగీతం పాడి... ప్రజా సేవ చేసేందుకు రాజకీయాలలోకి వచ్చిన నాలాంటి యువకుడినీ ఆశీర్వదించి పార్లమెంట్లకు పంపించాలన అన్నారు. కార్మిక, కర్షక, రైతులు,పేదల పక్షాన పార్లమెంటులో తన గళం వినిపిస్తానన్నారు. గత కొంతకాలంగా కేవలం ప్రజలను ఓట్లు వేసే యంత్రాలుగా చేసి ఎటువంటి అభివృద్ధి లేకుండా అవినీతి అక్రమాలకు అడ్డాగా మార్చాని, బిఆర్ఎస్, కాంగ్రెస్ , బిజెపి పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వారి వెంట నాలం రాజన్న,సీతా రామ రాజు, అరిఫ్ , రామకృష్ణ అన్నారు.

## కండక్టర్ నిజాయితీకి అధికారుల అభినందనలు



**చింతపల్లి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
బస్సులో ఒక ప్రయాణికురాలు పోగొట్టుకున్న వస్తువుల పట్ల నిజాయితీగా వ్యవహరించిన కండక్టర్ ను పలువురు అభినందించిన సంఘటన మండలంలోని మాల్ లో బుధవారం చోటుచేసుకుంది. దేవరకొండ ఆర్టీసీ డిపో బస్సులో ప్రయాణిస్తున్న శారద అనే మహిళా ప్రయాణికురాలు హైదరాబాద్ నుంచి మాల్ వరకు ప్రయాణించి, బస్సు దిగిన తర్వాత 40 వేల రూపాయల విలువ గల మంగళ సూత్రాలు పోగొట్టుకున్న విషయం గమనించి మాల్ బస్ స్టేషన్ కంట్రోలర్ ద్వారా దేవరకొండ బస్ స్టేషన్ కు సమాచారం అందించింది. దాంతో అధికారుల ఆదేశాల మేరకు కండక్టర్ యాదగిరి బస్సు లోపల జాగ్రత్తగా వెతికి చూడగా సదరు మంగళ సూత్రం ఆయన కంటపడింది. వెంటనే దాన్ని జాగ్రత్తగా భద్రపరిచి తిరుగు ప్రయాణంలో మాల్ బస్ స్టేషన్ లో బాధితురాలికి అందజేశారు. బస్సులో పోగొట్టుకున్న మహిళ వస్తువును తిరిగి ఆ మహిళా ప్రయాణికురాలికి అందించిన కండక్టర్ యాదగిరిని డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ సైదులు, తదితరులు అభినందించారు.

# పోయిన సెల్‌ఫోన్‌ను బాధితునికి అందజేసిన పోలీసులు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
గంభీరావుపేట గ్రామానికి చెందిన మల్యాల తిరుపతి అనే వ్యక్తి మాదారం టౌన్ షిప్ లో తన అవసరాల నిమిత్తం వచ్చిన సమయంలో తన సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. కాగా అతని సెల్ ఫోన్ దొరికిన వ్యక్తి మాదారం పోలీస్ స్టేషన్ లో అందజేసినట్లు మాదారం ఎస్ఐ గొల్లపల్లి అనూష తెలిపారు. ఈ మేరకు విచారణ జరిపి బాధితుని గుర్తించి బుధవారం అతని సెల్ ఫోన్ ను అతనికి అందజేసినట్లు ఎస్ఐ తెలిపారు. దొరికిన ఫోన్ ను నిజాయితీతో అప్పగించిన వ్యక్తిని తాండూర్ సిఐ కుమారస్వామి,మాదారం ఎస్ఐ, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.




# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీకిలోకి చేరిన మాజీ సర్పంచ్

- ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై పార్టీలో చేరిక
- ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో చేరిక



**తుంగతుర్తి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)**
నాగారం మండలం వర్ధమానుకోట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బోయిని శోభా లింగమల్లు బుధవారం బీఆర్ఎస్ పార్టీ నుండి స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. సర్పంచ్ తో పాటు మరో వంద కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మందుల సామేలు మాట్లాడుతూ ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు మొదలయ్యాయని, సుస్థిరమైన ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీతో సాధ్యమవుతుందని అన్నారు. అందుకే నాయకులు కార్యకర్తలు తండోపతండాలుగా కాంగ్రెస్ పార్టీలోకి వలస వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, మండల నాయకులు బండగొర్ల జనార్ధన్, కన్నబోయిన వెంకట బిక్షం,పాశం యాదవ రెడ్డి, గుంతకండ్ల అశోక్ రెడ్డి,వెంకట్ రెడ్డి,మంగుదుడ్ల దశరథ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పి ఆర్‌టియుటిఎస్‌తోనే సాధ్యం

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు



**జగిత్యాల, ఏప్రిల్ 24(నినాదం న్యూస్):** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పి ఆర్ టి యు ముందంజలో ఉంటుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు అన్నారు. జగిత్యాల జిల్లా కోడిమ్యాల మండల్ కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పైడిపల్లి సత్యనారాయణ రావు పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల మూడు సంవత్సరాల సర్వీస్ పెంపు పిఆర్టీతోనే సాధ్యమైందని సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధరించే వరకు పిఆర్టియు పోరాటం చేస్తుందని తెలిపారు. ఎన్నికల అనంతరం పండితుల అప్గ్రేడేషన్ కూడా పూర్తి అవుతుందని సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించి ఎంఈఓ లు డైట్ లెక్చరర్స్ డిప్యూటీ ఈవోలు పదోన్నతులు కల్పించాలని 2010 ముందు నియామకమైన ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలన్నారు. అనంతరం సత్యనారాయణ రావు సేవలను ఉపాధ్యాయ రంగంలో అందించిన సేవలను కొనియాడుతూ సత్యనారాయణ రావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి ,బోయిని పెల్లి ఆనందరావు, కరీంనగర్ పిఆర్టియు అధ్యక్షులు ముస్కు తిరుపతిరెడ్డి, పెన్షనర్ సంఘం జిల్లా కార్యదర్శి కరబూజ రవీందర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ సభాధ్యక్షులుగా వ్యవహరించగా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమేష్ వాఖ్యాతగా బొమ్మ సురేష్ వ్యవహరించారు. కార్యక్రమంలో జమీల్,శ్రీనివాసరెడ్డి, వేణుగోపాలరావు, ఏబీఎన్ రాజు, మహేష్ , ప్రశాంత్ రెడ్డి బొమ్మకంటి శ్రీనివాస్, గోవర్ధన్, ప్రసాద్, మల్ రెడ్డి రత్నాకర్, విజయరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు సత్యనారాయణ రావు పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అప్పిచ్చిన వారి ఆగడాలకు బాధితుడు ఆత్మహత్య



**ధర్మారం ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** నంది మేడారం గ్రామంలో లాసెట్టి శంకరయ్య కు అప్పు గా గడ్డం రాజిరెడ్డి ఏ వన్, గడ్డం శ్యాంసుందర్ రెడ్డి ఎటు, దేవి కొమురయ్య ఎ3 సందనేని పవన్ ఏ 4,సామంతరావు నర్సింగ్%ూ%5, దేవి భూమయ్య కలిసి రెండు లక్షల రూపాయల విషయంలో వేదింపు ల కు గురి చేయగా మృతుడు మామిడి తోటలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని మృతుని భార్య విజయ ఫిర్యాదు మేరకు ఐదుగురుపై కేసు నమోదు చేసి నట్లు ధర్మార%శీ% ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో



**భీమదేవరపల్లి ఏప్రిల్ 24 ( నినాదం న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులను కల్పించాలని ఎంపీడీవో ఎన్.వీరేశం పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని రసూల్ పల్లి, మల్లారం, వీర్లగడ్డ తండా గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను, నర్సరీలను ఏపీఓ కుమారస్వామి తో కలిసి పరిశీలించారు. ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు వడదెబ్బ తగలకుండా ఉండేందుకు పలు సూచనలు చేశారు. ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచాలని, కూలీల నమోదు పకడ్బందీగా నిర్వహించాలని ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. కూలీలు అత్యధిక వేతనం పొందే విధంగా పనులు చేపట్టాలని, కూలీలకు త్రాగునీరు, కనీస సౌకర్యాలు కల్పించాలని పంచాయతీ కార్యదర్శులను, ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదేశించారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా రోజుకు రెండుసార్లు నీరు పట్టాలని,మొక్కలను బాధ్యతగా సంరక్షించాలని సూచించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కె. సదానందం,జి.రాజు, డి. శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# గణపవరంలో వైభవంగా రంగనాయక స్వామి కళ్యాణం...

## భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**కోదాడ,ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు దేవాలయ అధ్యక్షులు ఇర్ల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. మంగళవారం దేవాలయంలో మంగళ స్నానం కార్యక్రమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి చుట్టుపక్కల అన్ని గ్రామాల ప్రజలు ఇతర జిల్లాల నుండి కూడా తరలివచ్చారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరిం చారు. ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు మాట్లాడుతూ వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసిన గ్రామస్తులకు పేరుపేరునా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళ కబడ్డీ పోటీలు, పురుషుల కబడ్డీ పోటీలు, ముగ్గుల పోటీలు, బాలనాగమ్మ పౌరాణిక నాటకం, ట్రాక్టర్ ట్రక్ రివర్స్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ఇర్ల లక్ష్మారెడ్డి, ఎంపిటిసి సింగారెడ్డి హిమబిందు సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ చిట్టా వెంకట్రావమ్మ,మాజీ ఎంపీటీసీ ఇర్ల అన్నపూర్ణ సీతమ్మ రెడ్డి,మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ ఇర్ల నారప రెడ్డి, నాగ ప్రసాద్,శ్రీనివాస రెడ్డి, బండి సత్యం, బండి చిన్న కోటయ్య,ఉప్పల వీరబాబు,ఇవో చలం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో వెక్టరీ విజయకేతనం

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (నినాదం న్యూస్):** నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని వెక్టర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ర్యాంకులు సాధించారు. బుధవారం విడుదలైన ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగరవేశారు. మొదటి సంవత్సరం ఎం పి సి లో 470 మార్కులకు గాను ప్రద్యుమ్న 466 , వినీల 466, సంస్కృతి 466, నిశాంత్ రెడ్డి 466, స్నిగ్ధ 466 మొదటి సంవత్సరం బైపీసీలో 440 మార్కులకు గాను వర్షిని 437, శ్రద్ధ 435 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరం ఎంపీసీ లో 1000 మార్కులకు గాను సాయి దుర్గ 980 మార్కులు, చరణ్ ఆదిత్య 979 సాధించారు. బైపీసీ లో డి. సౌమ్య 975, ఎస్. వి వైష్ణవి 975 మార్కులు సాధించారని సంతోష్,గజానన్, కార్తిక్ తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు 466 మార్కులు 9 మంది విద్యార్థులు సాధించారని, 465 నుంచి 460 మార్కులు 27 మంది విద్యార్థులు సాధించాలని, బైపీసీలో 440 మార్కులకు గాను 437 మార్కులు ఎం. వైష్ణవి సాధించిందని, 435 నుంచి 430 మార్కులు 8 మంది విద్యార్థులు సాధించాలని తెలిపారు.

# మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శిగా మహమ్మద్ ముజాహిద్ నియామకం



**కరీంనగర్, ఏప్రిల్ 24(నినాదం న్యూస్ )** నగరంలోని 54వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొత్తపెల్లి పట్టణానికి చెందిన మహమ్మద్ ముజాహిద్ ని కాంగ్రెస్ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శిగా జిల్లా అధ్యక్షులు నియమించడం జరిగింది.ఏ నియమగా పత్రాన్ని కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ తాజుద్దీన్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది.కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ స్థానాన్ని గెలుచుకునే విధంగా ప్రతి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.సహకరించిన జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, జాతీయ మైనార్టీల అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్, జిల్లా అధ్యక్షులు కవంపల్లి సత్యనారాయణ, నగరాధ్యక్షులు నరేందర్ రెడ్డి, మైనార్టీల అధ్యక్షులు మొహమ్మద్ తాజుద్దీన్, కొత్త పెల్లి పట్టణ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపిన మహమ్మద్ ముజాహిద్

# ఉత్తమ ఫలితాలు సాధించిన కేజీబీవీపీ విద్యార్థులు



**భీమదేవరపల్లి ఏప్రిల్ 24 (నినాదం న్యూస్)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కేజీబీవీ పాఠశాలలో బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని సిహెచ్ శ్రీవల్లి 964 మార్కులు సాధించగా, ఎం కావ్య 933, ఉషశ్రీ 933 మార్కులు సాధించారు.బైపిసి కి చెందిన జి కీర్తన 948 , శ్రీజ916 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో స్వాతి449, శ్రీజ 432, ఎంపీసీ విభాగంలో సాధించగా, బైపీసీలో సౌజన్య 423 నవ్య 413 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి ఆధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థులు.
ముల్కనూరు మోడల్ స్కూల్లో విద్యార్థులు ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. ఎంపీసీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం టి శ్రీలేఖ 960, సాధించగా బైపిసి లో ఎండి అతియా 955 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో బైపీసీ విభాగంలో పి పూజిత 431, పూజ 416 మార్కులు సాధించారు. ఎంపీసీ విభాగంలో 452 మైత్రి, 441 అక్షిత అధిక మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ బండి కుమార్ ,అధ్యాపక బృందం కృతజ్ఞతలు తెలిపారు.

